క్లుప్తంగా

రాంకిషన్ శాస్త్రి సేవలు మరువలేనివి

ఎదులాపురం: జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని విస్తరించడంలో రాంకిషన్ శాస్త్రి చేసిన సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని భుక్తాపూర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద రాంకిషాన్ శాస్త్రికి నివాళులర్పించారు. నాయకులు కుంటాల రాములు, అరుణ్‌కుమార్, అమీనా, తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లల విడుదల

ఇంద్రవెల్లి: మండలంలోని గిన్నేర చెరువు, ముత్నూర్ త్రివేణి సంఘం చెరువు, కేస్లాపూర్ చెరువులో బుధవారం మత్స్యకారుల శాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలారు. మత్స్యకారుల శాఖ ఫీల్డ్‌మ్యాన్ రాథోడ్ సురేశ్ మాట్లాడుతూ.. చెరువుల్లో ప్రభుత్వం అందిస్తున్న చేప పిల్లలను వదిలి సంఘాల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మత్స్యకారుల ఫీల్డ్ అసిస్టెంట్ వినోద్, గిన్నేర, ముత్నూర్, కేస్లాపూర్ సర్పంచ్‌లు ఆర్క పులబాయి, తుమ్రం బాగుబాయి, మెస్రం రేణుకనాగ్‌నాథ్, మెస్రం భీంరావ్ పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ సమావేశం

కైలాస్‌నగర్: రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు ఈనెల 14న ఆదిలాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత తెలిపారు. బుధవారం శాంతినగర్‌లోని మాజీ మంత్రి సీఆర్ఆర్ నివాసంలో మాట్లాడారు. మావల మండల కేంద్రంలోని చిల్కూరి లక్ష్మి గార్డెన్‌లో ఉదయం 10.30 సమావేశం ఉంటుందన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అంబకంటి అశోక్, పాచ్చన్న, వెంకట్ రెడ్డి, వసీం, సామ రుపేష్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసన

ఉట్నూర్‌రూరల్: తమిళనాడు సీఎం తనయుడు ఉదయనిధి స్టాలిన్ హిందూ దేవతలపై, సనాతన ధర్మంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం బీజేపీ నాయకులు ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఉదయనిధి స్టాలిన్ చిత్రపటాన్ని దహనం చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు రితేశ్ రాథోడ్ మాట్లాడుతూ.. దేశం నుంచి బహిష్కరించి చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు కొండేరి రమేశ్, తన్నీరు సతీశ్, రవి పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల-1ను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రాథోడ్ రమేశ్ బుధవారం సందర్శించారు. వంట గది, డైనింగ్ హాబూల్, స్టోర్ గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గురుకుల పాఠశాల సిబ్బంది ఉన్నారు.

నాటక ప్రదర్శన

ఆదిలాబాద్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు అభ్యుదయ ఆర్ట్స్ ఆకాడమీ ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ జీవితం, లక్ష్యంపై సంగం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని జిల్లా దళిత సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి సునీత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 15న అంబేద్కర్ భవనం ఇంద్రవెల్లి, సొనాలలోని రైతు వేదికలో సాయంత్రం 6 గంటలకు, 16న జిల్లా కేంద్రంలోని న్యూ బీఆర్ అంబేద్కర్ భవనంలో సాయంత్రం 6 గంటలకు నాటక ప్రదర్శన ఉంటుందన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

ఇంద్రవెల్లి: ఏజెన్సీలోని మారుమూల ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మండల ఎంపీపీ పోటే శోభాబాయి అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. హర్కపూర్, అంద్‌గూడ గ్రామపంచాయతీ పరిధిలోని మామిడిగూడ(జి) గ్రామ సమస్యలను సర్పంచ్ కుడే కైలాష్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ దృష్టికి తీసుకెళ్లి రూ. 3 కోట్ల, 50 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం, రూ. 70 లక్షలతో రోడ్డు, కోలంగూడ గ్రామాభివృద్ధికి రూ. 35 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, మండల కోఆప్షన్ సభ్యుడు మీర్జా జీలానిబేగ్, సర్పంచ్ జాదవ్ లక్కన్, కుడే కైలాష్, తహరే గణేష్, మసుద్, కోరెంగా సుంకట్‌రావ్, కనక హనుమంత్‌రావ్, ఆరెల్లి రాందాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ గ్రామ కమిటీ ఎన్నిక

జైనథ్: జైనథ్ లక్ష్మినారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముక్కెర లక్ష్మణ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా జాబు రాజు, పూండ్ర రమేశ్‌రెడ్డి, కార్యదర్శిగా సామ అరవింద్ రెడ్డి, సహ కార్యదర్శిగా కొంగల మహేందర్ యాదవ్, సాయికిరణ్, కుంట రవీందర్ రెడ్డి, గోరక్ష ప్రముఖ్‌గా నారకట్ల విలాస్ యాదవ్, టక్కలి నరేందర్ రెడ్డి, సత్సంగ్ ప్రముఖ్‌గా బద్దం వెంకట్ రెడ్డి, చిలుక మహేశ్‌లను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు బోండ్ల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా పనులు

- గిరిజన భవనంలో వసతులు కరువు
- ఇబ్బందులు పడుతున్న ఆదివాసీలు
- పట్టించుకోని అధికారులు


గిరిజన భవనం

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని పిట్టల్‌వాడలో గిరిజన భవన నిర్మాణానికి 2019లో రూ. 1.10 కోట్లు మంజూరు చేశారు. భవన నిర్మాణంతో పాటు ప్రహరీ, డైనింగ్ హాల్, నీటి వసతి, మరుగుదొడ్లు, మూత్రశాలలు, 500 మందికి కుర్చీలు, తదితర వసతులు కల్పించాలి కానీ సంబంధిత కాంట్రాక్టర్ నిధులు భవన నిర్మాణం మట్టుకే సరిపోయాయని, తనకు నష్టం జరిగిందని చెప్పి ఇతర వసతులు కల్పించకుండా వదిలేశారు. సమావేశాలు, సదస్సులు నిర్వహణకు ఉపయోగకరంగా లేకపోవడంతో ఆదివాసీలు అధికారుల తీరుపై మండి పడుతున్నారు.

వసతులు లేక నిరుపయోగంగా..

గిరిజన భవనంలో కనీస మౌలిక వసతులు మరుగుదొడ్లు, మూత్రశాలలు, నీటి వసతి లేకపోవడంతో భవనం నిరుపయోగంగా మారింది. వసతులు కల్పించాలని ఉన్నతాధికారులను ఆదివాసీలు వేడుకోవడంతో అదనంగా రూ. 5 లక్షలు మంజూరు చేశారు. అయినా.. ఇప్పటికీ కనీస మౌలిక వసతులు కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు.

నిర్మించారు.. వదిలేశారు

కోట్లాది రూపాయలు వెచ్చించి గిరిజన భవనం నిర్మించినప్పటికీ నిరుపయోగంగా మారింది. మూత్రశాలలు, మరుగుదొడ్లకు సంబంధించి తూతూ మంత్రంగా గదులు నిర్మించి వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గిరిజన భవనంలో వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదివాసీలు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం

అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు వేడుకుంటే రూ. 1.18 కోట్లు మంజూరు చేసి గిరిజన భవనం నిర్మించారు. కానీ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో ఏదైనా సమావేశాలు నిర్వహించినప్పుడు ఇబ్బంది పడుతున్నాం. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వసతులు కల్పించాలి.

– ఉమ్ర ఈశ్రూ పటేల్, పిట్టల్‌వాడ

నిధులు సరిపోలేదు

రూ. 1.10 కోట్ల నిధులు భవన నిర్మాణానికే సరిపోయాయి. మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రహరీ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరయ్యాయి. అవికూడా పూర్తిస్థాయిలో సరిపోలేదు. అదనంగా నిధుల మంజూరు కోసం ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరు కాగానే పనులు పూర్తి చేస్తాం.

– సుధాకర్, ఏఈ, ఐటీడీఏ

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె


బజార్‌హత్నూర్: నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

తాంసి: అంగన్‌వాడీలను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు రూ.26 వేల జీతం అందించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. బుధవారం భీంపూర్ మండల కేంద్రంలో అంగన్‌వాడీలు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగులు మీరాబాయి, సుజాత, లక్ష్మి, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు. సమ్మెకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, నర్సారెడ్డి, విలాస్, వితబాయి, మమత, భాగీర్థ, విజయ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్‌తో అంగన్‌వాడీ టీచర్లు సమ్మె చేస్తున్నారు. బుధవారం నిరవధిక సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భాగ్యలక్ష్మి, హేమలత, రాధ, చంద్రకళ, సంగీత, పుష్పలత పాల్గొన్నారు.

తాంసి: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన సరుకులను సైతం తీసుకోకుండా వెనక్కి తిప్పి పంపుతున్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని పలు గ్రామాలకు కార్గో సర్వీస్ ద్వారా నూనె ప్యాకెట్లు, పప్పు, బాలామృతం సరుకులు రాగా అంగన్‌వాడీ ఉద్యోగులు సరుకులను తీసుకోలేదు. సమ్మెలో ఉన్నామని వస్తువులు తీసుకోమని కార్గో సిబ్బందికి స్పష్టం చేశారు. విషయం తెలుసుకొన్న భీంపూర్ సూపర్‌వైజర్ ముంతాజ్ బేగం సరుకులను తీసుకోన్నారు.

ఒంటి కాలిపై నిలబడి నిరసన..

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరింది. బుధవారం అంగన్‌వాడీలు, ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుభద్ర, ఆత్రం నాగుబాయి, పెంటుబాయి, అనిత, సులోచన, సుశీల, వందన, కుషివర్ధ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్ డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ, ఆయా కార్యకర్తలు చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఛాయ, ఇందుతాయి, సంగీత పాల్గొన్నారు.

ఇచ్చోడ: అంగన్‌వాడీల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య, మహిళా జిల్లా కార్యదర్శి చంద్రకళలు అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు బుధవారం మద్దతు తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.

విరబూసిన బ్రహ్మపుష్పాలు


గుడిహత్నూర్: మండలంలోని తోషం గ్రామానికి చెందిన పస్తాపురే బాలాజీ ఇంటి ఆవరణలో మొక్కకు 21 బ్రహ్మ పుష్పాలు విరబూశాయి. దీంతో స్థానికులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నిండుగా పూలతో బ్రహ్మపుష్పం మొక్క ఆకట్టుకుంటుంది.

కఠినంగా శిక్షించాలి

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డు ఎదుట సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాతే చిత్రపటం, జెండాను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సంఘం మండల అధ్యక్షుడు కాంబ్లే బాలరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో సీఐ రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు కారకుడైన మోతివర్ అక్షయ్‌కుమార్ అనే యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని సీఐ రామకృష్ణ తెలిపారు.

'ఆయుష్మాన్‌భవ' సేవలు సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న వైద్యాధికారి శ్రావ్య

తాంసి: ఆయుష్మాన్‌భవ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి శ్రావ్య అన్నారు. బుధవారం తాంసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించగా.. వీక్షించి, ఆరోగ్య కేంద్రంలో సైతం సేవలు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, సూపర్‌వైజర్ తులసీరాం, హెల్త్ అసిస్టెంట్ నగేశ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

భీంపూర్‌లో..

భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు వెల్‌నెస్ సెంటర్లలో ఆయుష్మాన్‌భవ సేవలను జెడ్పీటీసీ సుధాకర్ ప్రారంభించారు. సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి నిఖిల్‌రాజ్, సర్పంచ్ లింబాజీ, వైద్య సిబ్బంది జ్ఞానేశ్వర్, గంగాధర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభించిన ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యాధికారులు సాగర్, శ్రీకాంత్, వైద్య సిబ్బంది, రోగులు వీక్షించారు.

గ్రామపంచాయతీలకు పురస్కారాలు


ప్రశంస పత్రం అందుకుంటున్న సర్పంచ్ సమత

నేరడిగొండ: గ్రామ పంచాయతీలో వందశాతం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినందుకు స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ్- 2023లో భాగంగా మండలంలోని వడూర్ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైంది. బుధవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో కలెక్టర్ రాహుల్‌రాజ్ చేతుల మీదుగా సర్పంచ్ గాదె సమత ప్రశంస పత్రం అందుకున్నారు. ఎంపీడీవో సమద్, ఎంపీవో శోభన, ఏపీవో వసంత్‌రావు, పంచాయతీ కార్యదర్శి నర్సరెడ్డి, గాదె శంకర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ జాదవ్ సంపత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: జిల్లాలో ఉత్తమ జీపీగా ఎంపికైన 17 పంచాయతీల్లో మండలంలోని మాన్కాపూర్ ఒకటి. జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, కలెక్టర్ రాహుల్‌రాజ్ చేతుల మీదుగా సర్పంచ్ రాథోడ్ సావీందర్, ఎంపీడీవో రమేశ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లవ్‌కుమార్ అవార్డు అందుకున్నారు.

బోథ్: స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా ఉత్తమ గ్రామ పంచాయతీగా బోథ్ మేజర్ గ్రామ పంచాయతీతో పాటు కొటా(బి) గ్రామ పంచాయతీలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికయ్యాయి. కాగా బుధవారం సర్పంచులు సురేందర్ యాదవ్, కొంకటి రాధికలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఉపాధి హామీ ఏపీవో జగ్గేరావు సైతం అవార్డు అందుకున్నారు.

పొలాల అమావాస్యకు ఏర్పాట్లు

తాంసి: పొలాల అమావాస్య పండుగకు రైతులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. బుధవారం రాత్రి బసవన్నలను నీటితో శుభ్రంగా కడిగారు. ఇంటిల్లిపాది పూజలు చేసి పసుపు నూనే రాసి, డబ్బా గడ్డితో రాస్తూ ఏడాది పాటు బసవన్నలు మోసిన బరువులు దించారు. గురువారం నిర్వహించే పొలాల పండుగకు అలంకరణ సామగ్రిని సిద్ధం చేసుకొన్నారు.

సమాచారం

అధ్యాపకుల బదిలీలు చేపట్టాలి

బజార్‌హత్నూర్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దీర్ఘకాలంగా విధుల్లో నిర్వర్తిస్తున్న ప్రభుత్వ అధ్యాపకులను, జీరో సర్వీస్‌ను పరిగణలోకి తీసుకుని బదిలీ చేయాలని అధ్యాపకులు కోరారు. బుధవారం ప్రిన్సిపాల్ సునీల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గంగాధర్, అశోక్‌రెడ్డి, ప్రదీప్, భీమేష్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, రామారావ్, సుభాష్ పాల్గొన్నారు.

సన్నాహక సమావేశం నిర్వహించాలి

ఉట్నూర్‌రూరల్: జల్‌జంగిల్ జమీన్ కోసం అసువులు బాసిన పోరాట యోధుడు కుమురం భీం, సంకేతపల్లి ఎడ్ల కొండల్ వర్ధంతి సన్నాహక సమావేశం నిర్వహించాలిన రాజ్‌గొండ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విష్ణురావు కోరారు. మహనీయులకు నివాళులర్పించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్‌కు వినతి పత్రం అందజేశారు.

రక్తదానం

తాంసి: కాంగ్రెస్ తాంసి మండల అధ్యక్షుడు కొడాల సంతోష్ అత్యవసర సమయంలో రక్తదానం చేసి బాధితుడికి అండగా నిలిచాడు. బేల మండలంలోని జునోని గ్రామానికి చెందిన చిన్నారి రక్తహీనతతో బాధపడగా.. విషయం తెలుసుకున్న సంతోష్ స్వయంగా రిమ్స్ ఆస్పత్రికి వెళ్లి రక్తదానం చేశారు.

బోథ్ గుండా రైల్వేలైన్ వేయాలి

బోథ్: బోథ్ గుండా రైల్వేలైన్ వేయాలని బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్ కోరారు. బుధవారం ఆదిలాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వేబోర్డు డైరెక్టర్ జీవీ రమణను ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. వీడీసీ అధ్యక్షుడు గంగాధర్, వార్డు సభ్యులు షేక్ షాకీర్, సోలాంకి సత్యనారాయణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న డివిజన్ దీక్షలు

బోథ్: బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా చేయాలని చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారానికి దీక్షలు 60వ రోజుకు చేరుకున్నాయి. మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీకి చెందిన బుడగ జంగం సభ్యులు దీక్షలో కూర్చున్నారు. వీరికి పలువురు సంఘీభావం ప్రకటించారు.

చెక్కులు పంపిణీ

బేల: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఆడబిడ్డలకు వరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను 31మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, సర్పంచ్ ఇంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు తాత్రే గంభీర్, సతీష్ పవార్, తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక రోడ్డు ఏర్పాటు

తలమడుగు: మూడు రోజుల క్రితం అంతర్‌రాష్ట్ర రాహదారిపై మండలంలోని లక్ష్మింపూర్, మహారాష్ట్ర సరిహద్దు వాగుపై ఉన్న వంతెన కుంగిపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు బుధవారం తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేశారు. తిరిగి వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.

ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని దుర్గ ప్రసాద్ స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు కుంటాల (కె), కిష్టాపూర్ గ్రామాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమానికి హాజరయ్యారు. సాంప్రదాయ పద్ధతులు పాటిస్తూ.. హిందుధర్మాన్ని రక్షించాలన్నారు.

కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా వెంకట్

కైలాస్‌నగర్: కాంగ్రెస్ బీసీ సెల్ ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షుడిగా గండ్రత్ వెంకట్ నియమాకమయ్యారు. సోమవారం పట్టణంలోని సీఆర్ఆర్ నివాసంలో ఆయనకు ఓబీసీ జిల్లా అధ్యక్షులు అంబకంటి అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్ రెడ్డి నియామకపత్రం అందజేశారు.

విజయవంతం చేయండి

ఇంద్రవెల్లి: అన్నాబావు సాతే అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నికలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు మోరే నర్సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఆక్టోబర్ 10న ఎన్నిక నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అన్నాభావుసాతే అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే ఉదవ్, కాంబ్లే బాలాజీ, కాంబ్లే బాలరాజ్, అనిల్ పాల్గొన్నారు.

'ఈవీఎం వద్దు.. బ్యాలెట్ ముద్దు'

నార్నూర్: ఈవీంఎం వద్దు.. బ్యాలెట్ పేపర్ ముద్దు. ఈవీఎం హటావో.. లోక్‌తంత్ర్‌కో బచావో అనే నినాదంతో బహుజన జాగృతి సేన పోరాటం చేస్తుందని సేన జిల్లా అధ్యక్షుడు బుద్ధరతన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద కరపత్రాలు ఆవిష్కరించారు. ఉపాధ్యక్షుడు కొల్కాటర్ నాందేవ్, జాడే సోమాజీ, కల్యాణ్, సంతోశ్ దుర్గే, జాడే నాందేవ్ పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి


తాంసి: మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మి

ఎదులాపురం: ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో స్రవంతి అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రభుత్వ ఆర్ట్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల నుంచి ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 19 వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శైలజ, కళాశాల ప్రిన్సిపాల్ అనిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

తలమడుగు: 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రాజ్‌మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉండంలోని మహాలక్ష్మి డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఓటరు లిస్టులో పేరు లేని వారు నమోదు చేసుకోవాలని సూచించారు. తప్పులు సరిచేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కార్యక్రమంలో ఇచ్చోడ, తాంసి తహసీల్దార్‌లు తుకారం, లక్ష్మి, ప్రిన్సిపాల్ రమేశ్ పాల్గొన్నారు.

తాంసి: 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు ఎన్నికల అధికారి తుకారాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటుహక్కు ప్రతిఒకరికీ వజ్రాయుధం లాంటిదన్నారు. బీఎల్‌వోల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్‌లు లక్ష్మి, రాజ్‌మోహన్, ప్రిన్సిపాల్ సుదర్శన్, ఎన్ఎస్ఎస్ కోఆరినేటర్ సుదర్శన్ పాల్గొన్నారు.

'నియోజకవర్గ అభివృద్ధికి కృషి'


మాట్లాడుతున్న అనిల్‌జాదవ్

ఇచ్చోడ: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని బోరిగామ, కామాగిరి, గాంధీనగర్, జున్ని గ్రామాల్లో పర్యటించారు. బోరిగామలో తెలంగాణ ఉద్యమకారుడు భూమారెడ్డి విగ్రహానికి, జున్నిలో అన్నాభావుసాతే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతోనే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతీ పల్లెకు బీటీ రోడ్లు, అంతర్గత సీసీరోడ్లు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, గాడ్గే సుభాష్, తిరుమల్‌గౌడ్, లోక శీరిష్‌రెడ్డి, పాండురంగ్, రాజేశ్వర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సర్వేడే రమేశ్, సాబీర్, సర్పంచులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

గుడిహత్నూర్: మండలంలోని డోంగర్‌గావ్ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇమ్రాన్‌ఖాన్, తహేర్‌ఖాన్, తిరుమల్ గౌడ్, ఇచ్చోడ ఎంపీపీ ప్రీతంరెడ్డి, షగీర్‌ఖాన్, పాండురంగ్, గజానంద్ గిత్తే పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న డీఎస్పీ నాగేందర్

ఉట్నూర్‌రూరల్: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ సూచించారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యుత్, ఇవతర సమస్యల ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు. సమావేశంలో సీఐ రామకృష్ణ, గ్రామ పంచాయతీ, విద్యుత్‌శాఖ అధికారులు, హిందూఉత్సవ సమితి నాయకులు కొండేరి రమేశ్, గోపాల్‌సింగ్, లింగాగౌడ్, వెంకటేశ్, నారాయణ పాల్గొన్నారు.

ఇచ్చోడ: ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో ఆవరణలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల వద్ద తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. సమావేశంలో ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్, ఎస్సై నరేశ్, సర్పంచ్ సునీత, లోక శీరిష్‌రెడ్డి, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

నేరడిగొండ: గణేశ్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై సాయన్న అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో గణపతి మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

'బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి'

ఉట్నూర్‌రూరల్: ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. బుధవారం ఖానాపూర్‌లోని జాన్సన్ నాయక్ నివాసంలో కొలాం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం శేషరావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ నారాయణ, ముకుంద్‌రావు, రాంరెడ్డి, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.